



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 23 జనవరి 2026


### నేటి నుంచి రాఘవపూర్

# సరస్వతి ఆలయ జాతరోత్సవాలు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు అన్ని ఏర్పాట్లు**

**జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు**





**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రాఘవపూర్ గ్రామ శివారులోని సిద్ధి సరస్వతి పంచవటి ఆలయ జాతరోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు, ఆలయ పరిసరాల్లో ఉన్న మంజీర తీరాన స్నానాలు ఆచారించే భక్తులకు ఎలాంటి ఇబ్బందులేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర సందర్భంగా సరస్వతి ఆలయం విద్యుత్ కాంతులతో విరజిమ్ముతున్నది. ఇందులో భాగంగా 23న (శుక్రవారం) ఉదయం 10:30గంటలకు మహా గంగాపూజ, బోనాల ఊరేగింపు, సామూహిక అక్షరాభ్యాసం, అమ్మవారికి అభిషేకం, సరస్వతీయాగం, 24న (శనివారం) ఉదయం 11: 30గంటలకు డోలోత్సవం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, 25న (ఆదివారం) రథసప్తమి, రథోత్సవం తదితర కార్యక్రమాన్ని ఉంటాయని ఆలయ పీఠాధిపతి కాశీనాథ్ బాబా తెలిపారు.

బోనమెత్తనున్న 63గ్రామాల మహిళలు

కాగా బోనాల సందర్భంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి

మిగతా 2 లో..

## గిరిజనులు అంటే చిన్న చూపా .. నిద్రవస్థ లో విద్యాశాఖ...



మిగతా 2 లో..

**-ఉపాధ్యాయులు లేక మూతపడ్డ డిఎన్టి పెద్ద తండా పాఠశాల**

**రేగోడు మేజర్ న్యూస్:**

ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు అని ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వం, పాఠశాలలో విద్యార్థులు చేరాక

### అక్రమ కలప రవాణాతో

# పట్టించుకోని అధికారులు

**చెట్లు నరికేస్తూ ట్రాక్టర్లులారీల్లో బహిరంగ రవాణా**

**అటవీ శాఖ మౌనం కాలుష్యానికి ఆహ్వానం**

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో అక్రమ కలప రవాణా రోజురోజుకీ విస్తరిస్తోంది. చెట్టు పెరిగిందా లేదా అనే విచక్షణ లేకుండా, ఏ చెట్టైనా నరికి కలప వ్యాపారస్తులు గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారం సాగిస్తున్నారు. ప్రైవేటు భూముల పేరిట, గ్రామాల శివార్లలో ఎక్కడపడితే అక్కడ చెట్లు నరుకుతూ ప్రకృతిని నాశనం చేస్తున్నారు.



మిగతా 2 లో..

### శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో

# విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు జరగనున్న ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర నిర్వహణ ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావుతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టనున్న ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున,

మిగతా 2 లో..

## సమయపాలన పాటించని డాక్టర్....

**డాక్టర్ కోసం ఎదురుచూస్తున్న పేషెంట్లు....**

**కంపు కొడుతున్న హాస్పిటల్**

**ఇబ్బంది పడుతున్న రోగులు....**



2 లో..

## రామాయంపేట మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్

9 లో..

## నేటి నుంచి రాఘవపూర్

# సరస్వతి ఆలయ జాతరోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

పంచగా, సత్యగామ, నిజాంపేట, రాంపురం, చేవేళ్ల , తుమ్నూర్, బాయికోడ్, మనూర్, బెల్లాపూర, పుల్కుర్తి, బాదల్గా, రాఘవపూర్, మాటూర్, కాంజమాల్పూర్, ఇటికెపల్లి, జమ్గి, కొల్లూర్, చాల్కి, జన్వాడ, చీకుర్తి, అమ్రాబాద్, హుల్గెర, ఇబ్రహీంపూర్, హుమ్నాపూర్, వల్లూర్, పైడిపల్లి, తిమ్మాపూర్, ముస్తాపురం, కొన్యాల, లింగాయపల్లి, కుర్తివాడ, నమ్లిమెట్, రేజింతల్, నారాయణఖేడ్, మాద్వార్, హన్మంత్ రావుపేట, అంగడిపేట, ఎండుకోల్, బద్దారం, పాంపాడ్, యూసుఫ్ పూర్, కాపులాపురం, దేవునూర్, పొట్ పల్లి, ఉసిరికపల్లి, ధన్వార్, హస్సేనగర్, మునిగేపల్లి, ధామరచెరువు, కద్పల్, సంజీవ్‌రావుపేట, బిడెకన్నె, మల్కాపురం, గంగాపూర్, కొల్లూర్ గ్రామాలకు సంబంధించి మహిళలు బోనాల్లో పాల్గొననున్నారు.

పల్లకి సేవలో పాల్గొననున్న గ్రామాలు

సర్వసతి ఆలయ జాతర సందర్భంగా స్వామివారి పల్లకి సేవలో దౌల్తాబాద్, సింగితం, రాయిపల్లిడి, రాయికోడ్, బీదర్, ఎల్వంచ, సంజీవ్ రావుపేట, పంచగామ, ధర్మాపూర్, బెల్లాపూర్, కొన్యాల, కొల్లూర్, యూసుఫ్ పేట, పోచారం గ్రామాల నుంచి పల్లకి సేవ, పాదయాత్ర నిర్వహించనున్నారు.

సరస్వతి ఆలయ ప్రత్యేకం..

చదువు తల్లి సరస్వతీ దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక క్షేత్ర పీఠాధిపతి సకల మతస్థాపికుడు సద్గురు కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన అభిషేకం హారతి తదితర ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. అనంతరం క్షేత్రంలోని సరస్వతీ దేవి ఆలయ ఆవరణలో అష్టదశ శక్తి పీఠాల అమ్మవారి విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛల మధ్య ప్రతిష్టాస్తారు. ఈ ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకోనున్నారు. అలాగే భక్తులు బోనాలు ఎత్తుకొని ఆలయ సమీపంలోని మంజీర తీరం వద్దకు వెళ్లి గంగమ్మకు తల్లి సమర్పించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యంగా సరస్వతీ దేవి జన్మదిన స్వామి పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి వేద పండితుల మంత్రులను మధ్య అక్షరాభ్యాసాన్ని చేయించడం ఆనవాతీయగా వస్తున్నది. జాతయ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, హద్నూర్ ఎస్ఐ సుజిత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీకేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.మహిళా భక్తులకు ప్రత్యేకంగా అధిక సంఖ్యలో టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, స్నానాలకు అవసరమైనన్ని షవర్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దేవస్థానం వరకు వెళ్లే కనెక్టివ్ రోడ్లను మరమ్మతులు చేయించి గుంతలు పూడ్చాలని, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జాతర ఆవరణతో పాటు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం సక్రమంగా జరిగేలా చూడాలని, ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించు కోవాలని, బ్లీచింగ్, క్లోరినేషన్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులనుఆదేశించారు.ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతర ప్రాంతంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 108 అంబులెన్స్ వాహనాన్నిఅందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు దేవస్థానం పరిసరాల్లో అగ్నిమాపక పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకుసూచించారు.భద్రతా పరంగా గుడి లోపల, బయట, గుడి ఆవరణలో, పార్కింగ్ ప్రాంతాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీస్ సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖ అధికారులకు తెలిపారు.భక్తుల రాకపోకలకు అనుగుణంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భక్తుల ఆహ్లాదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు.హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు దివ్యాంగ భక్తుల కోసం వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు.దేవస్థానం వద్ద మరో సారి ఆయా అధికారులు అందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, షిఫ్ట్ వారీగా అధికారుల వివరాలు పొందుపరచాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆర్డీవో లేదా తన దృష్టికి తీసుకురావాలని దేవస్థానం ఈవోకు సూచించారు.ఈ సందర్భంగా జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ, ప్రతి శాఖ అధికారి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, రోజువారీ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చూడాలని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీసులను నియమించి, కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మరియు డిపిఓ జానకి రెడ్డి, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి దేవుజా, ఆయా శాఖల అధికారులు, ఝరాసంగం తహసిల్దార్, దేవస్థానం ఈవో శివ రుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, గ్రామ సర్పంచ్ వినోద, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు అంటే చిన్న చూపా .. నిద్రవస్థ లో విద్యాశాఖ...

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థుల బతుకులతో చెలగాటం ఆడుతుందని నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చదిద్దాల్సిన అవసరం ఉందని స్థానిక సర్పంచ్ సంగ్యా నాయక్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఉపాధ్యాయులు లేక గురువారం రేగోడు మండలం లోని డిఎన్టి పెద్దతండ పాఠశాల మూతపడింది.పాఠశాలలో 40 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.పాఠశాలకు ఉపాధ్యాయులు రాక పాఠశాలకు తాళం ఉండడంతో విద్యార్థులు ఆరుబయట ఆడుకోని ఇంటికి తిరిగి వెళ్లిపోయారు. గిరిజనులు అంటే చిన్న చూపా.. అని స్థానిక సర్పంచ్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పై అధికారులు నిద్రావస్థలో ఉండి పర్యవేక్షణ చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సవ్యంగా ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి విద్య బోధన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.ఎంఈఓ గురునాథ్ వివరణ కోరగా డిఎన్టి పెద్ద తాండ పాఠశాల ఈరోజు మూతపడడం వాస్తవమేనని,గజవాడ కాంప్లెక్స్ నుండి డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుని వేయడం జరిగిందని తెలిపారు, ఉపాధ్యాయుని పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు.

# అక్రమ కలప రవాణాతో పట్టించుకోని అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

మండలంలోని గ్రామాల శివార్లలో చెట్లు కొట్టి, గుంతపల్లి గేటు రోడ్డు పరిసరాల్లో పొలాల నుంచి ట్రాక్టర్ల ద్వారా కలపను తరలించి ఒకచోట డంపు చేస్తున్నారు. అక్కడి నుంచి లారీలలో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ బహిరంగంగా విక్రయాలు జరుగుతున్నాయి. నిత్యం ఈ అక్రమ కలప రవాణా కొనసాగుతున్నా సంబంధిత శాఖలు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనల ప్రకారం చెట్లు నరికివేయాలంటే అటవీ శాఖ, రెవెన్యూ శాఖల అనుమతులు తప్పనిసరి. వ్యవసాయ పనులు గానీ, నిర్మాణాల కోసం గానీ చెట్లను తొలగించాలన్నా సంబంధిత శాఖల అనుమతి తీసుకోవాలి. ఈ నియమాలకు పూర్తిగా విరుద్ధంగా ట్రాక్టర్లు, లారీల్లో చెట్లను నింపుకుని పట్టణాలకు తరలిస్తున్నారు.ఈ విషయమై అటవీ శాఖకు సమాచారం ఇచ్చినా, వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురితమైనా ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే అక్రమ కలప రవాణా కొనసాగితే భవిష్యత్తులో కొండాపూర్ మండలం ఎడారిగా మారి, తీవ్ర కాలుష్యంతో నిండిపోతుందన్న హెచ్చరికలను నిపుణులు చేస్తున్నారు.ఇప్పటికైనా అటవీ అధికారులు స్పందించి అక్రమ కలప రవాణాను అడ్డుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



# సమయపాలన పాటించని డాక్టర్....

**కుకునూరుపల్లి, మేజర్ న్యూస్**

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెత్త చెదారంతో అపరిశుభ్రత తాండవిస్తుంది ఆసుపత్రి అంతా కంపు కొడుతున్న డాక్టర్ పర్వీన్ పట్టించుకోవడం లేదని హాస్పిటల్ కు వైద్యం కోసం వచ్చిన రోగులు ఆవేదన చెందుతున్నారు. ఇక్కడ పనిచేసే వైద్యరాలు సమయపాలన పాటించకుండా ప్రతిరోజు 10 నుంచి 10:30 గంటలకు వస్తుంది. అంతేకాకుండా కాంటిజెన్సీ వర్కర్ (స్విపర్) ప్రతిరోజు 10:30 గంటలకు వచ్చి పేషంట్ల ముందు చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తు వచ్చిన వారిని ఇబ్బంది కలిగిస్తుంది.అంతేకాకుండా డాక్టర్ డ్యూటీ కి వచ్చిన రోజు మాత్రమే స్వీపర్ డ్యూటీ కి వస్తుంది.నెలలో రెండు మూడు రోజులు డ్యూటీ కి రాకపోయినా ఆమెను ఏమీ అనకుండా వదిలేస్తుంది అని గ్రామస్తులు తెలిపారు. గతంలో ఈ పిహెచ్ సిలో నెలకు మూడు నాలుగు డెలివరీలు జరిగేవి. ఈ డాక్టర్ వచ్చిన తర్వాత నెలకు ఒక డెలివరీ కూడా జరగకపోవడశీ విశేషం. గతంలో ఈడాక్టర్ ఇక్కడ పని చేసినప్పుడు సిబ్బందిని వివిధ రకాలుగా ఇబ్బంది ఎత్తిన సందర్భాలు కూడా ఉన్నాయి. హాస్పిటల్ కి వచ్చిన వారికి వైద్యం చేయకుండా వారిపై డాక్టర్ కోపగించుకుంటున్నారని రోగులు వాపోతున్నారు. గురువారం హాస్పిటల్ అపరిశుభ్రతతో కంపు కొడుతున్న విషయమై డాక్టర్ వివరణ కోరగా స్వీపర్ నైట్ లో ఉంటుంది అని చెప్పింది. స్వీపర్ లక్ష్మీని వివరణ కోరగా నేను ఉదయం నుండి సాయంత్రం వరకు మాత్రమే హాస్పిటల్ లో ఉంటానని ఆమె తెలిపారు. డాక్టర్ గారు అన్ని రకాలుగా మాట్లాడుతూ స్వీపర్ ను వెనకేసుకొస్తూ ఆమెను పనిచేయకుండా చేస్తుందనీ ప్రజల ఆరోపిస్తున్నారు.గతంలో ఎన్నో అవార్డులు పొందిన ఈ హాస్పిటల్ ప్రస్తుతం ప్రజలకు సరైన సేవలు అందించలేని ఆసుపత్రిగా మారిపోయింది. ఇప్పటికైనా జిల్లా వైద్య అధికారులు, కలెక్టర్ గారు స్పందించి ఇక్కడ సరియైన వైద్యం అందిశీచాలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాజీవ్ రహదారి పై ఉన్న హాస్పిటల్ సరియైన సేవలు అందకపోవడం విచారకరం.మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రొద్దుటూరు శ్రీనివాస్ బుధవారం రోజు హాస్పిటల్కు వైద్యం కోసం వెళ్లి అక్కడున్న అపరిశుభ్రతను, కంపు వాసన చూసి ఆయన నిర్ఘాంత పోయారు.

# బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ మరియు డైరీనీ ఆవిష్కరించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డిమాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...మాజీ మంత్రులు కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఏం కూడా చేయలేరుమున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్ కొరకు. మాజీ మంత్రి కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రుల మీద నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. ఈ నోటీసులలో పస లేదు అని వీటితోని ఏమీ కాదు అని వీటి ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ ని ఏమి చేయలేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపబిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నారాయణఖేడ్ మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నూతన క్యాలెండర్ మరియు డైరీనీ ఆవిష్కరించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...మాజీ మంత్రులు కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఏం కూడా చేయలేరు మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్ కొరకు. మాజీ మంత్రి కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రుల మీద నోటీసులు ఇస్తున్నారని తెలిపారు. ఈ నోటీసులలో పస లేదు అని వీటితోని ఏమీ కాదు అని వీటి ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ ని ఏమి చేయలేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశు రాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పండరి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, సర్పంచులు వెంకటేశం, సిద్ధూ, గణపతి, లక్ష్మణ్ నాయక్,నాయకులు నర్సింలు యాదవ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సద్దాం, శ్రీధర్ రెడ్డి, అబ్బు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారుల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపిటిసి ముజామిల్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్, పండరి,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, సర్పంచులు వెంకటేశం, సిద్ధూ, గణపతి, లక్ష్మణ్ నాయక్,నాయకులు నర్సింలు యాదవ్, సంజీవ్ కుమార్, శివకుమార్, సద్దాం, శ్రీధర్ రెడ్డి, అబ్బు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రూ. 11లక్షల బంగారం స్వాధీనం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

జహీరాబాద్ పట్టణంలో రూ. 11 లక్షల బంగారం స్వాధీనం చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. గురువారం పోలీసులు పట్టణంలోని అల్గోల్ చౌరస్తా వద్ద పెట్రొలింగ్ చేస్తున్న పోలీసులు ఇర్ఫాన్ పటాన్ ను పట్టుకున్నారని డిఎస్పీ సైదా నాయక్ తెలిపారు. నిందితుడు ఇర్ఫాన్ పటాన్ పగటి పూట తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. అతని వద్ద రూ. 11 లక్షల విలువ గల 7 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన పోలీసు సిబ్బందిని డిఎస్పీ సైదా నాయక్ అభినందించారు.

## మాజీ జడ్పీటీసీ నర్సింలును పరామర్శించిన : మాజీ చేర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

మండల మాజీ జడ్పీటీసీ నర్సింలు మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎస్సి కార్పొరేషన్ చేర్మెన్ వై.నరోత్తం గురువారం బిలాల్ పూర్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, యస్.గోపాల్, మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ కిష్టయ్య, గోపాల్, కె.రాచయ్య, బి.దిలీప్, డి.అంజయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వాలీబాల్ టౌర్నమెంట్..




**వట్పల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని మరవెల్లి గ్రామంలో (శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్) వారి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ అట్టహాసంగా నిర్వహించినారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణకు తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి సంగమేశ్వర్ రూపాయలు 1, 00000 విరాళంగా ఇచ్చినారు. 21-01- 26 నుండి 22-0 1 -26 రెండు రోజులు ఆట పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగినవి. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ! ఆటలు ఆరోగ్యాన్ని .ఆనందాన్ని. ధైర్యాన్ని, కలిగిస్తాయి అన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ !ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చదువుకు, ఆటలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. పి సంగమేశ్వర్ మాట్లాడుతూ! పల్లెల్లో గల విద్యార్థుల నైపుణ్యాన్ని బయటకు తీయడానికే,ఆటల పోటీలు, వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మా కుటుంబం సమాజ అభివృద్ధికి ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. అతి చిన్న వయసులో పీజీ సాధించి దేశంలో పేరు పొందిన నైనా జైస్వాల్, అగస్త్య సోదర సోదరీమణులు మాట్లాడుతూ! పల్లెలలోనే ఆణిముత్యాల లాంటి విద్యార్థిని విద్యార్థులు ఉన్నారన్నారు. విద్య అనేది నిత్య సాధన చేసిన వారికి సాధ్యమవుతుంది .ఎవరికి తక్కువ జ్ఞానం ఎక్కువ జ్ఞానం ఉండదు. అజ్ఞానం, అధైర్యం అనేవి మనను వెనకకు నెట్టు తాయి. జ్ఞాన సాధన, ధైర్యం కలిగి ఉండాలి. ఒక దీపంతో ఇంకొక దీపాన్ని వెలిగించాలి అన్నారు. ఎస్సై లవ కుమార్ రోడ్డు భద్రత మాసోత్సవాల గురించి వివరంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పి,సంగమేశ్వర్ తో పాటు, పి శివ చరణ్,పి పరమేశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎన్ కచూర్ రావు, శేష్ రెడ్డి ,ప్రముఖ వకీలు విఠల్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నైనా జస్వాల్ అగస్త్య ,సిఐ సత్తయ్య గౌడ్, ఎస్ ఐ లవ కుమార్ ,వివిధ గ్రామాల సర్పంచులు మాజి,జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు,నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహన కోసమే అరైవ్.. అలైవ్..




**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే అరైవ్.. అలైవ్.. కార్యక్రమాన్ని పోలీస్ శాఖ నిర్వహిస్తుందని హద్నూర్ ఎస్ఐ సుజిత్ అన్నారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా 7వ రోజు గురువారం న్యాల్కల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జ్యోతి లక్ష్మి ప్రవీణ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుజిత్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనల ప్రకారం వాహనాలు నడిపే వారు పత్రాలను కచ్చితంగా వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలను ఇవ్వరాదని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే హెల్మెట్ వాడాలని తెలిపారు. వాహనాల విషయంలో రిజిస్ట్రేషన్ నంబర్లు, డ్రైవింగ్ లైసెన్సు ,ఇన్సూరెన్స్ పేపర్స్, బండికి సంబంధించిన ప్రతి ఒక్క పత్రాలను వెంట పెట్టుకోవాలన్నారు. ఈ విషయాన్ని వాహనదారులందరూ గుర్తించి నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సరోజ ఆంజనేయులు, సిద్దిలింగయ్య స్వామి, సతీష్ కులకర్ణి, సత్యనారాయణ, పి శ్రీనివాస్, కాశప్ప, భాస్కర్, విఠల్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ సామాగ్రి సరఫరాకు సీల్డ్ టెండర్ల ఆహ్వానం

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. గోవిందరామ్

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

.ఫిబ్రవరి రెండవ తేదీ నుండి జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల నిమిత్తం, సంగారెడ్డి జిల్లాలోని 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అవసరమైన ప్రయోగ సామాగ్రి సరఫరా చేయడానికి అర్హులైన ప్రయోగ సామాగ్రి పంపిణీదారుల నుండి సీల్డ్ టెండర్లు / సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్. గోవిందరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ / సీల్డ్ కొటేషన్ దరఖాస్తుల అమ్మకం తేదీ 23-01-2026 కాగా,సీల్డ్ కొటేషన్లు తెరిచే చివరి తేదీ 24-01-2026 అని ఆయన తెలిపారు. ల్యాబ్ మెటీరియల్ బిడ్డర్ల ఎంపిక 27-01-2026 న నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సంబంధిత పంపిణీదారులు ప్రభుత్వ నిబంధనల మేరకుసంస్థ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్జీఎస్టీ పత్రాలు,ఆదాయం , వార్షిక టర్నోవర్కు సంబంధించిన ధృవీకరణ పత్రాలు ఇతర అవసరమైన ధృవపత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు విధానం, నిబంధనలు మరియు ఇతర వివరాల కోసం జిల్లా కలెక్టరేట్ భవనంలోని మొదటి అంతస్తులో గల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంను నేరుగా గానీ లేదా సెల్ నెంబర్: 9440816027 ద్వారా గానీ సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 108 అంబులెన్స్ వాహనాన్ని ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ అధికారి ఎస్ కే ఫయాజ్ గురువారం ఆకస్మిక తనఖీ చేశారు. అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి వారు పలు సూచనలు సలహాలు చేశారు. రోడ్డ యాక్సిడెంట్లు గర్భిణీలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట జిల్లా కోఆర్డినేటర్ హరి రామకృన్న ప్రోగ్రాం మేనేజర్ సపంత్ ఏంటి రాజు రాజు పైలట్ వంశీ బానుప్రసాద్ ఉన్నారు.

# సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి సాధ్యం....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాభివృద్ధి సాధ్యమని మండల ప్రత్యేక అధికారిని రాధిక అన్నారు. గురువారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ అధ్యక్షతనగా సర్పంచ్ లు ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే ప్రతి సర్పంచ్ కి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లను మండల అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏజి రహీం, విద్యాశాఖ అధికారి వరదరాజు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీవో మంజుల రెడ్డి, ఏపీఎం ప్రకాశం, మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి, పి ఆర్ ఏ ఈ, ఇరిగేషన్ ఏఈ సతీష్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు శనిగారం సత్యనారాయణ, సర్పంచ్ లు దామెర మల్లేశం, కొమిరే రామస్వామి, ఇట్ట బోయిన కనక చంద్రం, సుందరగిరి సత్యనారాయణ, నీరటి శ్రీనివాస్, కాసర్ల రేణుక కనకరాజు, గడిపే మౌనిక అనిల్ కుమార్, జక్కుల కనకమ్మ లింగయ్య, కర్నే సునీత మనోహర్, పంచాయతీ కార్యదర్శులు మాధవ్ జాదవ్, కిరణ్ కుమార్, అశోక్, కిరణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్, రజియా, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100 హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ రష్మీ పెరుమాళ్., ఐపీఎస్ గారు మాట్లాడుతూ:సిద్దిపేట జిల్లా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను సందర్శించిన మొదటి గ్రామం ఇదేనని, అందుకే పెద్దమాసన్‌పల్లి గ్రామస్తులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జిల్లాలోనే ఒక 'ఆదర్శ గ్రామంగా' నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం పోలీసుల కోసం కాదని, మీ కుటుంబ భద్రత కోసమని సూచించారు. గ్రామస్తులతో నేరుగా ముచ్చటించి, రహదారి భద్రతపై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. సామాజిక బాధ్యతగా 100 హెల్మెట్లను విరాళంగా ఇచ్చిన సర్పంచ్ పన్యాల ప్రవీణ్ కుమార్ రెడ్డి ని ఈ సందర్భంగా కమిషనర్ గారు ప్రత్యేకంగా అభినందించారు. హెల్మెట్ల పంపిణీ అనంతరం, హెల్మెట్లు ధరించిన వాహనదారులతో నిర్వహించిన బైక్ ర్యాలీని కమిషనర్ గారు జెండా ఊపి ప్రారంభించారు. "హెల్మెట్ ధరించండి – సురక్షితంగా ఇంటికి చేరండి" అనే నినాదంతో ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, తొగుట సీఐ లతీఫ్, ఎస్సై రవికాంత్, గ్రామ ఉప సర్పంచ్ బోయిని శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# 29 నుంచి సీఎం కప్ పోటీలు..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

సీఎం కప్ మండల స్థాయి పోటీలు ఈ నెల 29,30,31న మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కడవెర్గు ప్రవీణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు 2008తర్వాత జన్మించి ఉండాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని. మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఒక జట్టు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రవీణ్ కోరారు.

# మామిడి మరియు ఆయిల్ పామ్ సాగు పైన, అవగాహన.



**ఆందోల్ మేజర్ న్యూస్....**

ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో, సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ లో భాగంగా మామిడి మరియు ఆయిల్ పామ్ సాగు పైన, డాకూర్ రైతువేదిక లో అవగాహన కల్పించడం జరిగింది. మామిడి ఇప్పుడు పూత దశలో ఉన్నందున, ఈ సమయంలో గనుక తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఎక్కువ దిగుబడి పొందే అవకాశం ఉంటుంది. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి పి. సోమేశ్వర రావు మాట్లాడుతూ, మామిడి గుడ్డు పరిమాణంలో ఉన్నపుడు మామిడి పండ్లకు కవర్లు కనుక కట్టినట్లయితే, పండ్ల నాణ్యత పెరుగుతుంది, మచ్చలు తగ్గుతాయి. ఎండ మరియు గాలి, వాన నుంచి సంరక్షణ లభిస్తుంది. పండు ఈగ బెడద తగ్గుతుంది. తద్వారా మామిడి కి ధర అధికంగా రావడమే కాకుండా, దిగుబడి పెరిగి రైతులు లాభ పడడం జరుగుతుందనీ చెప్పారు. ఇదే కాకుండా ప్రభుత్వం మామిడి కాయల కవర్లపై రాయితీ ఇస్తుంది. ఒక ఎకరాకు 8000 కవర్లకు గాను 10000 రూపాయలను రైతులను రాయితీ రూపంలో ఇస్తుంది. ఒక్క రైతుకు గరిష్ఠంగా ఐదు ఎకరాల వరకు రాయితీ లభిస్తుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. గోద్రెజ్ ఆగ్రోవెట్ నుండి వచ్చిన సైంటిస్ట్ డాక్టర్. కాశి ఆయిల్ పామ్ సాగు వివరాల గురించి రైతులకు పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి సోమేశ్వరరావు గారు, ఉద్యాన అధికారి సమత, గోద్రెజ్ ఆగ్రోవెట్ శాస్త్రవేత్త. డాక్టర్ కాశి , గోద్రెజ్ ఆగ్రోవెట్ మేనేజర్ ఈశ్వర్ రెడ్డి, డాకూర్ గ్రామ ఉపసర్పంచ్ మురళి, ఆదర్శ రైతు అశోక్ రెడ్డి, హెచ్ఈఓ సంగయ్య స్వామి, ఏఈఓ శ్రీనివాస్, గోద్రెజ్ ఆగ్రోవెట్ స్టాఫ్ శివరాం, రాజేష్, రైతులు భాస్కర్ గౌడ్, వీర రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# రాయికోడ్ లో వ్యవసాయ యాంత్రీకరణ - వ్యవసాయ పనిముట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని రైతు వేదిక కార్యాలయం లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం నాడు నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సారిక మాట్లాడుతూ రైతులందరికీ సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు ఇంకా లబ్ధి పొందని రైతులెవరైన ఉంటే త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులెవరైన ఉంటే త్వరితగతిన చేసుకోవాలని సూచించారు మరియు పంటల నమోదు తప్పనిసరిగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలి,లేని పక్షంలో కొనుగోలు కేంద్రం వద్ద ఇబ్బందులు తలెత్తుతాయి. అని తెలిపారు ప్రస్తుత సీజన్ లో సాగు చేస్తున్న శనగ ,జొన్న మరియు కుసుమ పంటల యాజమాన్య పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారుఈయొక్క కార్యక్రమంలో రాయికోడ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మరియు మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంగారెడ్డి రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన లియువ నాయకులు లాడే బాలు లిపార్టీకి రాజీనామా చేసి తన అనుచరులు సుమారు వంద మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఇటీవలే పొన్న రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డు యువ నాయకుడు లాడే బాలు పార్టీని విడిచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది.సంగారెడ్డి ఎమ్మెల్యే లిచింత ప్రభాకర్ ఆధ్వర్యంలో, మాజీ లిమంత్రి లిహరీష్ లిరావు సమక్షంలో లాడే బాలు బీఆర్ఎస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో తమకు తగిన గుర్తింపు, లేవని, అందుకే పార్టీని వీడుతున్నట్లు లాడే బాలు ఈ సందర్భంగా తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగా నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చేరికతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని, “సంగారెడ్డి గడ్డపై గులాబీ జెండానే ఎగరాలి” అనే నినాదం మరోసారి ప్రతిధ్వనించిందని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# నీటి సమస్య లేకుండా చూడండి

## ఉపాధి హామీ గ్రామ సభలో అధికారులను కోరిన ప్రజలు



**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ జ్యోతి లక్ష్మి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధి హామీకి సంబంధించిన గ్రామ సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో తాగునీటి కొరత లేకుండా చూడాలి.. ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి మంచినీటిని అందించాలి. నీటి కొరత ఉన్న చోట మినీ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులను తొలగించాలి అంటూ గ్రామ సభలో గ్రామస్తులు లేవనెత్తారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతిలక్ష్మి ప్రవీణ్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త పనులపై గ్రామ సభ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఎక్కడైన రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. తమ దృష్టికి తీసుకవరావాలని సూచించారు. అందరికి ఉపయోగపడే పనులను చేసుకుందామన్నారు. ఈ సమస్యలపై స్పందించిన అధికారులు మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు ఉపాధి హామీ పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సమావేశంలో న్యాల్కల్ గ్రామ ఉప సర్పంచ్ సరోజ ఆంజనేయులు, సిద్దిలింగయ్య స్వామి, సతీష్ కులకర్ణి, భాస్కర్, సున్నపు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పడకంటి శ్రీనివాస్, గ్రామస్తులు ఇస్మాం పటేల్, శివకుమార్ స్వామి, బొల్లి కాశప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, హోతి సిద్దన్న, సింగీతం సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




గురువారం సదాశివపేట పట్టణంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో కమ్యూనిటీ లీడర్స్ సమావేశం లో పాల్గొనడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని 5వ తరగతిలో ప్రవేశం పొందుతారని తెలిపారు. ప్రస్తుతం 10వతరగతి చదువుతున్న విద్యార్థులు కూడా వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం కల్పిస్తారని,ఈ తరగతిలలో మొత్తం 80 విద్యార్థులలో 60 మంది మైనార్టీ విద్యార్థులకు, 20 సీట్లు నాన్ మైనార్టీ విద్యార్థులు ప్రవేశం కల్పిస్తారని,అదేవిధంగా 6,7,8తరతులు మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలలో మిగిలిన వాటికి విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారని అన్నారు.సంగారెడ్డి జిల్లా రీజినల్ లెవెల్ కోర్డినేటర్ బి.డి.బహుమతి మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల, మైనారిటీల కోసం తెలంగాణ ప్రభుత్వం 205 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారని,పాఠశాల ప్రిన్సిపాల్ మొసిన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉచిత విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారని,మైనారిటీ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 5వ తరగతి లో ప్రవేశానికి దరఖాస్తులను సమర్పించాలని మైనారిటీ కమ్యూనిటీ లీడర్స్ తెలిపారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్లు గౌస్, జగదీశ్వర్,మైనారిటీ నాయకులు అశ్వాక్ పటేల్, టీచర్స్,ఎంఆర్సి స్టాప్ అక్బర్, రాజేశ్వర్, రిపోర్టర్ హాజీ,పట్టణ వాసులు షకీల్,ఘని పాల్గొన్నారని

# డంపింగ్ యార్డ్ చెత్త కాల్చివేతతో వాయు కాలుష్యం

## ఉక్కిరి బిక్కిరికి గురవుతున్న గాంధీనగర్ వాసులు



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ పరిధిలోని ఒకటో వార్డు గాంధీనగర్ లో డంపు యార్డ్ వ్యర్థాలతో వెలువడుతున్న కాలుష్యంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ సమీపంలోనే డంపింగ్ యార్డులో ఘన వ్యర్థాలు పోగుచేసి కాల్చివేతలు చేస్తుండడంతో దట్టంగా పొగలు వెలుబడుతూ దుర్వాసనతో శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సమస్య సాయంత్రమైందంటే జటిలంగా మారుతుందని వాపోతున్నారు.డంపింగ్ యార్డ్ లోని వాయు కాలుష్యంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు.డంపింగ్ యార్డ్ ను తరలించాలని స్థానికులు కోరుతున్నారు. కాగా డంపింగ్ యార్డ్ లోని చెత్తను రామ్కీ సంస్థ కు తరలించే ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# సర్పంచ్ రేఖా వెంకట్ రెడ్డిని సన్మానించిన మహిళా సంఘాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



కంది మండల చేర్యాల గ్రామ డి ర్ డి ఏ ఐకెపి మహిళా కార్యాలయంలో సర్పంచ్ చేవెళ్ల రేఖ వెంకటరెడ్డి కి గ్రామైక్య మహిళా సంఘాలు కలిసి సర్పంచ్ కి ఘనంగా సన్మానించడం జరిగింది. అందులో భాగంగా చేర్యాల గ్రామానికి మహిళా నూతన భవనం మంజూరు అయిన సందర్భంగా ఐకెపి మండల అధికారులకు గ్రామైక్య సంఘానికి గ్రామ పాలకవర్గం సర్పంచ్ గారి చేతుల మీదుగా నూతన భవన కార్యాలయామునకు గ్రామ సర్పంచ్ రేఖ వెంకట్ రెడ్డి తీర్మాన పత్రాన్ని ఐకెపి డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శివలక్ష్మి కి అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సి,సి శశికళ సిఏ, లావణ్య గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు మంజుల కోశాధికారి వీరమని కార్యదర్శి మమత మరియు గ్రామ ఐక్య మహిళా గ్రూపులు పాల్గొనడం జరిగింది.

# నిర్మల జగ్గారెడ్డికి డీసీసీ అధ్యక్ష పదవి

## నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోటగా నిలుపుతాం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

డీసీసీ అధ్యక్షురాలిగా నాలుగోసారి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని ఎన్నుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీని ఆదరించి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రజలకు కొండాపూర్ మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంగారెడ్డి, సదాశిపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా మూడు జెడ్పిటిసిలు, మూడు ఎంపీపీలను కూడా గెలిపించి, అందరి సహాయ సహకారాలతో సంగారెడ్డి నియోజకవర్గాన్ని కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలుపుతామని స్పష్టం చేశారు.

# ఫైనాన్స్ కట్టలేక డ్రైవర్ ఆత్మహత్య.



**మద్దూర్/మేజర్ న్యూస్...**

కారు ఫైనాన్స్ కట్టలేక మనస్థాపానికి గురై డ్రైవర్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలో అబి రెడ్యా నాయక్ తండాలో చోటుచేసుకుంది. ఎస్సై మహమ్మద్ ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం రెడ్యా నాయక్ తండాకు చెందిన జాటోత్ శ్రీకాంత్ ఫైనాన్స్ లో కారు కొనుక్కొని గత కొన్నాళ్లుగా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో కారు మీద ఆశించిన ఆదాయం రాకపోవడంతో కారు ఫైనాన్స్ కిస్తీలు కట్టడం లేదు. దీంతో మనస్థాపానికి గురై శ్రీకాంత్ బుధవారం కూటిగల్ చర్చి తండా సమీపంలో పురుగుల మందు సేవించాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న శ్రీకాంత్ ను స్థానికులు వరంగల్ కు తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాంత్ ను హైదరాబాదుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై ఆసిఫ్ తెలిపారు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం

## - 8 వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సింగరమైన నాగరాజు



**గజ్వేల్ మేజర్ న్యూస్...**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ 8వ వార్డులో వార్డు అధ్యక్షుడు సింగరమైన నాగరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనిమిదవ వార్డు ఇన్చార్జ్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్, చిన్న కృష్ణాపురం మాజీ సర్పంచ్ కే కనకయ్య, రాయవరం మాజీ సర్పంచ్ గణేష్, సీనియర్ నాయకులు గౌటి సంపత్, రిప్పల స్వామి, అంబటి బాలచందర్ గౌడ్, గ్రామ మాజీ జెడ్పిటిసి రాములు మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ నంద్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కనకయ్య, కొమ్ము నరేష్ యాదవ్ గుగ్గులోతు శివకుమార్ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ చైర్మన్ పీఠాన్ని మరోసారి బిఆర్ఎస్ కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి కేవలం కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని, ఈ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచినా, రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. కాంగ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మద్దూర్/మేజర్ న్యూస్...**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం సభ్యులు ఎ స్వప్న, పి బాబు లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ప్రజలు ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సోషల్ మీడియాలో ఫార్వర్డ్ అయ్యే ఏపీకే లింకులను ఎవరు ఓపెన్ చేయకూడదని సూచించారు. మహిళలు రక్షణ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన వెంటనే 1930 నెంబర్ కి 24 గంటల లోపు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వెంటనే సైబర్ నేరం జరగకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా చూడాలని అన్నారు. ఇళ్లల్లో పిల్లల ప్రవర్తనం ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.




# గంగారంలో గృహజ్యోతి దక్కని వందల కుటుంబాలు

## 486 కుటుంబాలకు 194 కుటుంబాలకి లబ్ధి
## బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నర్సింహులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని గంగారం గ్రామంలో గృహజ్యోతి పథకం అమలులో అసమానతలు వెలుగుచూశాయి. గ్రామంలో మొత్తం 486 కుటుంబాలు ఉండగా, కేవలం 194 కుటుంబాలకు మాత్రమే గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి అందుతుండగా, 292 కుటుంబాలు ఇప్పటికీ పథకం వర్తించడం లేదుగంగారం గ్రామంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గృహజ్యోతి పథకం లభించని అర్హ కుటుంబాలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా జారీన రేషన్ కార్డ్ దారులకు గృహజ్యోతి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.ఆన్లైన్ సెట్ను తిరిగి ఓపెన్ చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం వర్తించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నామని గంగారం మాజీ సర్పంచ్ నర్సింలు గ్రామస్తులు చంద్రశేఖర్, జైపాల్, సంజీవులు, రవీందర్, ప్రభుదాస్, పర్మా గౌడ్, మోహన్లు తెలిపారు.



# మజీద్ కమిటీ అధ్యక్షునికి సన్మానం....

**మద్దూర్/మేజర్ న్యూస్...**

మద్దూర్ మజీద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తాజ్ మహమ్మద్ కి గురువారం సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు సర్సాయ పల్లి గ్రామ సర్పంచ్ శనిగారం సత్యనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఇలాంటి ఉన్నత పదవులు మరిన్ని చేపట్టి ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలి.....

**మద్దూర్/మేజర్ న్యూస్...**

మండలంలోని కూటిగల్ గ్రామంలో ఈనెల 28 నుండి జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను జయప్రదం చేయాలని గురువారం జాతర కమిటీ, సర్పంచ్ లు ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 నుండి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. మంచినీటి సౌకర్యం, రవాణా సౌకర్యం, వైద్య సౌకర్యం తోపాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాతరకు అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారి కృప పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొటిగల్ గ్రామ సర్పంచ్ దాసారం బాలకృష్ణ, రెడ్యా నాయక్ తండ సర్పంచ్ ధరావత్ రూపేష్ నాయక్ జాతర కమిటీ చైర్మన్ యాదగిరి సత్తయ్య, వార్డు మెంబర్లు జాతర కమిటీ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు సేవ చేయడంలో నిజమైన సంతృప్తి

**మర్కుక్ మేజర్ న్యూస్:**




లయన్స్ క్లబ్ 320 డీ సమన్వయకర్త పరమేశ్వర చారి ఈ నెల 26న తన జన్మదినాన్ని పురస్కరించుకొని శివారు వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులకు నాలుగు కార్పెట్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యనభ్యసిస్తారని, వారికి ఏదో ఒక రూపంలో సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ రోజు కార్పెట్లు అందించామని తెలిపారు. అలాగే విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి క్రమశిక్షణను అలవర్చుకొని పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, తల్లిదండ్రులు మరియు గ్రామస్తుల సహకారంతో సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్నేహ గజ్వేల్ అధ్యక్షుడు ఉప్పల మెట్టయ్య మాట్లాడుతూ విద్యార్థులకు త్వరలోనే ఐదు కంప్యూటర్ టేబుళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మల్లేశం గౌడ్, లయన్స్ క్లబ్ మైత్రి అల్వాల్ అధ్యక్షుడు రమణారావు, స్థానిక సర్పంచ్ తుమ్మల కనకయ్య, మండల విద్యాధికారి వెంకట్ రాములు, పీఆర్టీయూ మర్కుక్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూచి రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు కొత్త నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు తుమ్మ కుమార్, సృజన, పద్మజ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం..

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్.



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి సంబంధించి రానున్న ఎన్నికల్లో 20 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కోరుతూ ఈరోజు 17 వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎంతో ముందుకు వెళ్లిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గనికి ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండటం మన అదృష్టం అని అన్నారు. గజ్వేల్ మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కేటాయించి గజ్వేల్ మున్సిపాలిటిని దేశానికి రోల్ మోడల్ గా నిలిపిన ఘనత గత కెసిఆర్ ప్రభుత్వంది అన్నారు. అనేక రాష్ట్రల ప్రజాప్రతినిధులు నేడు గజ్వేల్ ని సందర్శించి ఇక్కడి అభివృద్ధి చూసి నేర్చుకుంటున్నారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చక ఒక కోటి రూపాయల నిధులు కూడా గజ్వేల్ మున్సిపాలిటీకి నిధులు కేటాయించిన దాఖలు లేవన్నారు. గజ్వేల్ లో నెలకొన్న ప్రధాన సమస్య మంచినీటి సమస్య తీర్చి గజ్వేల్ ప్రజల దాహార్తిని తీర్చిన కేసీఆర్ కి ఓటు వేయాలని అన్నారు. ఇక్కడ అభివృద్ధి ఎవరు నిల్చున్న కారు గుర్తు కేసీఆర్ ని చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈరోజు నుండి మనందరిది ఒకటే నినాదం అని కారు గుర్తుంచుకొని మనం అందరం కలిసి కట్టుగా అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , కళ్యాణ్ కార్ నర్సింగరావు, మామిడి శ్రీధర్, శంకర్, వార్డు ఇంచార్జ్ మద్ది రాజిరెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, బిమప్ప, దశరథ, జహంగీర్, ష, కరీం, హన్మంతరెడ్డి. బాల్ రాజు గౌడ్,నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.. . జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



ఫార్మేట్ రిజిస్ట్రేషన్ లో రైతులు తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా మీసేవ కేంద్రాల లో . వ్యవసాయ అధికారుల ద్వారా రైతులు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు సులభతరం అవుతుందన్నారు. రైతులు తమ ఆధార్ పట్టా పాస్ బుక్. బ్యాంకు ఖాతా వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు లేదా మీ సేవలో నమోదు చేయించుకుంటే 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందని వివరించారు. జిల్లాలో 100% నమోదు కార్యక్రమం పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత్ అఖిల్ సుభాష్. మల్కాపూర్ సర్పంచ్ రాజేశ్వరి సుభాష్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# సబ్సిడీ వ్యవసాయ యంత్రాలకు దరఖాస్తులకు ఆహ్వానం.....

## మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

కుకునూరుపల్లి మండలానికి చెందిన మహిళా రైతులకు వ్యవసాయ యంత్రాలు సబ్సిడీ ద్వారా అందుబాటులో కి వచ్చాయి. మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు గోవిందరాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలుపారు. మండలానికి సంబంధించిన మహిళా రైతులు సబ్సిడీ ద్వారా వ్యవసాయ యంత్రాలను పొందాలని సూచించారు. సబ్సిడీలో భాగంగా బ్యాటరీ ప్రేయర్స్ 68, పవర్ స్ప్రేయర్ 12, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1, పవర్ వీడర్1,కల్టివేటర్ 5, మొక్కజొన్న సెల్లార్ 1, స్ట్రాబెల్లర్ 1, రోటవేటర్ 2 అందుబాటులో ఉన్నాయని భూమి ,ట్రాక్టర్ ఆర్ సి మహిళల పేరు మీద ఉన్నవారు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారం, భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ .సి పత్రాలతో జనవరి 25 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రేషన్ షాపును తనిఖీ చేసిన తహసిల్దార్. ...



**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**

కుకునూరుపల్లి మండల పరిధిలో మంగోల్ గ్రామంలో రేషన్ షాపును తనిఖీ చేసిన తాహసిల్దార్ సుజాత సదర్ డీలర్ షాప్ నందు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యం ఇవ్వాలి సరిపడినంత రేషన్ నిలువలు ఉండాలని తగు సూచనలు చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా లాంటివి జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ సుజాత హెచ్చరించారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ ధమాక్పల్లి కరుణాకర్ భాస్కర్ ఉన్నారు.

# రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**మర్కుక్ మేజర్ న్యూస్:**



వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ ( ఎస్ఎం ఏ ఎం 2025-26) ప్రభుత్వ పథకం కింద మహిళా మరియు ఇతర సన్న చిన్న కారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు కేటాయించినట్లు మండల వ్యవసాయ అధికారి బి రాము తెలిపారు. మర్కుక్ మండలానికి మొత్తం 19 పనిముట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. వీటిలో 6 పవర్ స్ప్రేయర్స్ ఉండగా అందులో 4 జనరల్ కేటగిరికీ, 2 ఎస్సీ కేటగిరికీ కేటాయించినట్లు తెలిపారు. పవర్ స్ప్రేయర్ పూర్తి ధర రూ.23900 కాగా రూ. 10 వేలు సబ్సిడీ పోగా, రైతు 13900 నాన్ సబ్సిడీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 12 రోటవేటర్లు కేటాయించినట్లు, వీటిలో 8 జనరల్ కేటగిరికి, 4 ఎస్సీ కేటగిరీకి కేటాయించినట్లు తెలిపారు. రోటవేటర్ పూర్తి ధర రూ. 1,34060 కాగా , రూ.50,000 సబ్సిడీ పోగా, రైతులు 84,060 నాన్ సబ్సిడీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా వ్యవసాయ అవసరాల కోసం ఉండి మహిళా రైతు పేరుపై లేదా భర్త పేరుపై గానీ ఉండాలని అన్నారు. మండలానికి 1 స్ట్రా బెలర్ కూడా కేటాయించినట్లు పేర్కొన్నారు. కావలసిన మహిళా మరియు ఇతర సన్న చిన్నకారు రైతులు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, ఆధార్ , ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ కాపీలతో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి దరఖాస్తు చేయాలని అయన సూచించారు.

# ఉత్సాహభరితంగా సదర్న్ ఇండియా సైన్స్ ఫేయిర్





**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

రామచంద్రాపురం మండలం కొల్లూరు క్యాంపస్‌లోని గాడియం స్కూల్‌లో నిర్వహించబడుతున్న సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్ 2026) నాలుగవ రోజు గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకుల ఉత్సాహభరితంగా పాల్గొని విజయవంతంగా కొనసాగింది. ఎస్ఐఎస్ఎఫ్ 2026లో విద్యార్థులు తమ సృజనాత్మక సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించడంతో విస్తృత ప్రజా ఆకర్షణ పొందింది. సందర్శక విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనలను గమనించి, విశ్లేషించి, వాటి నుంచి నేర్చుకునేందుకు ఆసక్తి చూపించారు. విద్యార్థులు సృజనాత్మక ప్రశ్నలు అడగడంలో ముందుండి, ఇచ్చిన వివరణలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఆసక్తి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో స్పేస్ ఆన్ వీల్స్, మహిళల రక్షణ జాకెట్, బొటనవేలు ముద్రతో ఓటింగ్ విధానం, స్మార్ట్ వ్యవసాయం వంటి ఉత్సాహభరిత అంశాలతో కూడిన అద్భుతమైన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి. ఎన్‌జీఓలు ఏర్పాటు చేసిన స్టాళ్లు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆకుల కళ (లీఫ్ ఆర్ట్), జన విజ్ఞాన వేదిక సభ్యుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన మూఢనమ్మకాలపై అవగాహన కల్పించే ప్రదర్శనలు ఇందులో భాగంగా ఉన్నాయి. హోప్ ఎమర్జెన్సీ అలారం అనే అత్యంత ఉపయోగకరమైన ప్రాజెక్ట్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంది. సెంట్ పీటర్స్ స్కూల్‌కు చెందిన ప్రశస్తి మాట్లాడుతూ.. హోప్ ఎమర్జెన్సీ అలారం ప్రాజెక్ట్ తనకు చాలా నచ్చిందని తెలిపింది. ఒంటరిగా నివసించే వ్యక్తులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, ఎవరికైనా నేలపై పడిపోయినప్పుడు ఇది ఆటోమేటిక్‌గా పోలీసులకు అలారం పంపుతుందని వివరించింది. ఈ ప్రదర్శనలు శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలపై బలమైన దృష్టిని ప్రతిబింబించాయి. వాస్తవ జీవన సవాళ్లకు పరిష్కారాలను చూపించే భావనలు ఇందులో ప్రధానంగా కనిపించాయి. ఎస్ఐఎస్ఎఫ్ 2026 నాలుగో రోజు కూడా ప్రశంసనీయమైన స్పందనతో ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు ఆరు జిల్లాల నుంచి సుమారు 11,000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ విధంగా ఎస్ఐఎస్ఎఫ్ 2026 విద్యార్థుల ఊహాశక్తిని పెంపొందిస్తూ, అద్భుతమైన ప్రాజెక్టుల ద్వారా అనుభవాత్మక అభ్యాసాన్ని మరింత బలపరిచింది.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మాదక ద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం

## అడిషనల్ కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు




**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంగారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండుమాట్లాడుతూ,యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు.అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ,ముఖ్యంగా విద్యాసంస్థల్లో సూక్ష్మ నిఘాతో పటిష్ట చర్యలు తీసుకుని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని తెలిపారు. గంజాయి సాగు చేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



# బై పాస్ రోడ్ విస్తరణ పనుల్లో జాప్యం పై HMDA అధికారులపై జగ్గారెడ్డి, నిర్మల ఆగ్రహం

**బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

**ఆగ మేఘాల మీద కదిలిన యంత్రాంగం**

**ఐబి కాంపౌండ్ వాల్ కూల్చి వేసి, చెట్లను నరికి రోడ్ విస్తరణ పనులు ప్రారంభించిన అధికారులు**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్ విస్తరణ పనుల్లో జాప్యం పై HMDA అధికారులపై జగ్గారెడ్డి, నిర్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో. గురువారం ఉదయం నుండే అధికారులు ఆగ మేఘాలపై పనులు ప్రారంభించారు. ఐబి ప్రహారీ గోడ ను జేసిబి ల సహాయంతో కూల్చి వేశారు. రోడ్ కు అడ్డంగా ఉన్న చెట్లను నరికి వేసి రోడ్ వెడల్పు పనులు ప్రారంభించారు. పనులకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు ఐబి గెస్ట్ హౌస్ నుండి సంగారెడ్డి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీకేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. విస్తరణ పనులు వేగవంతం కావడం పై పట్టణ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. విస్తరణ పనులు పూర్తయితే ఐబి గెస్ట్ హౌస్ నుండి మొదలుకొని బస్వేశ్వర విగ్రహం వరకు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని పట్టణ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జార్జ్, నాయకులు షఫీ హఫీజ్, కిరణ్ గౌడ్ లు ఐబి వద్ద పనులను పర్యవేక్షించారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

**గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్**

....గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి ఓ జానకి రెడ్డి , డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి.

పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్




రహదారి నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఎన్ హెచ్ ఏ ఐ హెడ్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా నిజాంపేట నుండి పెద్ద శంకరంపేట వరకు ఎన్ హెచ్ ఏ ఐ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు రోడ్డు భద్రత వరస్వాల గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. వాహనాలకు సంబంధించిన ద్రోపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించవద్దని వారు సూచించారు. రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అన్నారు. వాహనదారులు సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఏ ఐ మేనేజర్ బాలరాజు. ఐఎంఎస్ మేనేజర్ మొయినుద్దిన్. జీవన్ రాజు గౌడ్ జహంగర్ తదితరులు పాల్గొన్నారు..

# విస్తృతంగా వాహన తనిఖీలు

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**ఎస్ఐ అమరేందర్ రెడ్డి**



కొడిపల్లి మేజర్ న్యూస్:

కొడిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం నాడు విస్తృతంగా వాహన తనిఖీలు స్థానిక ఎస్ఐ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ అమరేందర్ రెడ్డి అన్నారు. మెదక్- నర్సాపూర్ 765ఇ రహదారిపై వస్తున్న బైక్ లను కార్లను ఆపి బ్రీత్అనలైజర్ ను పెట్టి తనిఖీ చేయడం జరిగింది. అలాగే వాహనాలకు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పైన నడిపిస్తే సీజ్ చేస్తామని అన్నారు. రాత్రుల్లో నిదుర వస్తే వాహనాన్ని ఆపి విశ్రాంతి కోసుకొని మళ్లీ ప్రయాణం కొనసాగాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ తనిఖీలో ఎస్సై అమరేందర్ రెడ్డి తో పాటు ఏ ఎస్ ఐ నరసింహ మూర్తి, పిసి లు భాగయ్య, ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి:

కొల్చారం సూర్య మేజర్ న్యూస్...



మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని ఎనగండ్ల గ్రామ శివారులో గల మంజీరా నది తీర ప్రాంతంలో ప్రమాదవశత్తునీట మునిగి మరణించిన వ్యక్తి కొడిపల్లి మండలంలోని భుజరంపేట్ గ్రామానికి చెందిన పాండరీ వయస్సు 51సంవత్సరాలు వృత్తివ్యవసాయంతో పాటు చేపలు పట్టి జీవనోపాధి చేసుకుంటూ జీవిస్తున్నాడు పాండరికి ముగ్గురు కుమారులు గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో మన్ సన్ పల్లి రమేష్ చందూరి గ్రామానికి చెందిన వ్యక్తితో కలిసి కొల్చారం మండలానికి చెందిన ఎనగండ్ల గ్రామ శివారులో గల మంజీరా నది తీరంలో గల ఎల్లమ్మ గుడి పరిసర ప్రాంతంలో చేపలు పట్టడానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన పాండరి గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రమాదవశత్తు నీట మునిగిన విషయాలు భార్య అయిన బూదెమ్మకు ఫోన్ ద్వారా తెలియజేసిన రమేష్ సంఘటన సంఘటనస్థలానికి వెళ్లిన భార్య గజ ఈతగాల్ల సహాయంతో వెతికించగా అప్పటికే మృతి చెందినట్లు తెలుసుకున్న భార్య తన భర్త పండరి మృతి పై ఎటువంటి అనుమానం లేదని కొల్చారం పోలీసులకు తెలియజేశారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు, చీరల పంపిణీ

తూప్రాన్, మేజర్ న్యూస్:-

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ కాంగ్రెస్ పార్టీ మద్దతు దారు, మాజీ వార్డు సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దుర్గం నగేష్ 14వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను, ఇంద్రమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దుర్గం నగేష్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలన బ్రహ్మాండంగా కొనసాగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, 6 గ్యారంటీలు అమలవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. శుక్రవారం సాయంత్రం డబుల్ బెడ్ రూంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుర్గం నగేష్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మామిళ్ల జ్యోతి కృష్ణ, బోలు నాగులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# యువత ప్రమాదాల పట్ల..జాగ్రత్తలు వహించాలి.

**సీటు బెల్టు,హెల్మెట్ తప్పనిసరి.**

**ప్రయాణంలో ఫోన్లు వాడొద్దు.**

**రోడ్డు భధ్రత వారోత్సవాల్లో..**

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, జిల్లా ఎస్పీ లు.**

రామాయంపేట మేజర్ న్యూస్




యువత యువత రోడ్డు ప్రమాదాల పట్ల అత్యంత జాగ్రత్తలు వహించాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనతో ఎంతోమంది నిండు ప్రాణాలు బలవుతున్నాయన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ చేపట్టారు. పిదప స్థానిక మెహర్ సాయి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదాలు అరికట్టేందుకు ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులు యువత విద్యార్థులను జాగ్రత్త చేస్తున్నారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రాణం విలువ తెలుసుకొని నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎస్పీ డివి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయాణంలో కొన్ని క్షణాల ఆలస్యమైన సురక్షితంగా గమ్యం చేరాల్సిందిగా కోరారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత బైక్ ల వేగం పెంచి అనవసరంగా ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం లో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్,మెదక్ ఆర్టిఏ,రోడ్డు సేఫ్టీ అధికారి,రామాయంపేట ,నిజాంపేట ,నార్సింగ్ ఎస్సైలు, కాంగ్రెస్ నాయకులు సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు, ఎనిశెట్టి సంతోష్ గుప్తా అశోక్ గుప్తా యాద నాగరాజ్ గుప్తా రమేష్ రెడ్డి చింతల స్వామి వినయ్ సాగర్ దోమకొండ యాదగిరి పోచమ్మల అశ్విని శ్రీనివాస దేమే యాదగిరి దామోదర్ లు ఉన్నారు.



# రామాయంపేట మున్సిపాలిటీలో నిధుల దుర్వినియోగం పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరిన మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు .

రామాయంపేట మేజర్ న్యూస్

ఈ ఆరోపణలపై నిజా నిజాలు తేల్చేందుకు జిల్లా ఆడిట్ ఆఫీసర్ ను విచారణ అధికారిక నియమించిన జిల్లా కలెక్టర్.గత రెండు సంవత్సరములు గా మున్సిపాలిటీకి సంబంధించిన పనుల ఖర్చుల వివరాలు ఆర్థిక లావాదేవీలు వాటిపై జిల్లా ఆడిట్ అధికారి ద్వారా వాస్తవ, అవాస్తవాలకు అనుగుణంగా పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా ఆదేశించారు.

